https://vijayamdaily.com
# విజయం
పేజీలు : 6
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
ఆదివారం / డిసెంబర్ 11 / 2022

https://vijayamdaily.com

# కాంగ్రెస్‌లో యమ జోష్

**నూతన కమిటీలను ప్రకటించిన అధిష్టానం**

**భద్రాద్రికొత్తగూడెం జిల్లా బాస్ గా 'పోడేం వీరయ్య'**

**మరోసారి అవకాశం కల్పించిన అధిష్టానం**

**పీసీసీ పొలిటికల్ అఫైర్ కమిటీలో భట్టి, రేణుక, బలరాం**

**ఎగ్జిక్యూటీవ్ కమిటీలో భట్టి, రేణుక, బలరాం, సంబానీ, పొడెం వీరయ్యలకు చాన్స్**

**పీసీసీ ఉపాధ్యక్షుడిగా పోట్ల నాగేశ్వరరావు**

**ప్రధాన కార్యదర్శులుగా తాటి, నూతి, యడవల్లి, మానవత్ రాయ్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి**

**ఖమ్మం జిల్లా అధ్యక్ష పదవి కి ఎంపికకు బ్రేక్**

**సంబరాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**









(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఉన్నట్లుండి జోష్ వచ్చింది.. ఎవరు ఊహించకుండానే పీసీసీ పూర్తి స్థాయి కమిటీతో పాటు జిల్లా కమిటీలను ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. ఆయా జిల్లాలో సమర్థవంతంగా పనిచేస్తున్న నాయకత్వానికి అధిష్టానం పెద్దపీట వేసింది. సీనియర్లు, జూనియర్లను కలగలపుతూ కమిటీలో బాధ్యతలను అప్పగించారు. అంతేకాకుండా ఎక్కడ ఇబ్బందులు రాకుండా కమిటీలో జాగ్రత్తలు తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. ఎవరిని నొప్పించకుండా కమిటీలు నియమించారు. ప్రధాన కమిటీలో అందరికి అవకాశం కల్పిస్తూనే పీసీసీ కమిటీలో ఉమ్మడి జిల్లాలో కీలక నాయకత్వానికి పదవులను అప్పగించింది ఏఐసీసీ.

**పీసీసీ ప్రధాన కమిటీలో ఉమ్మడి జిల్లా నేతలు**

పీసీసీకి అత్యంత బలమైన పొలిటికల్ అఫైర్స్ కమిటీ, ఎగ్జిక్యూటీవ్ కమిటీలను ఏఐసీసీ శనివారం అధికారికంగా ప్రకటించింది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ.వేణుగోపాల్ అధికారికంగా ప్రకటించారు. పీసీసీ పొలిటికల్ అఫైర్స్ కమిటీలో మణిక్యం ఠాగూర్ చైర్మన్ గా నియమిస్తూ 17మంది సభ్యులను నియమించింది. అందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ కేంద్రమంత్రులు రేణుక చౌదరి, బలరాంనాయక్ లను నియమించింది. అలాగే ఎగ్జిక్యూటీవ్ కమిటీ చైర్మన్ గా రేవంత్ రెడ్డితో పాటు 39 మంది సభ్యులను నియమించింది. అందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ కేంద్ర మంత్రులు రేణుకచౌదరి, బలరాం నాయక్, మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే పోడేం వీరయ్యలను నియమించింది. అయితే సంబాని చంద్రశేఖర్, పొడెం వీరయ్యలు ఇప్పటికే పీసీసీ

- మిగతా 3లో




## మహిళా కాంగ్రెస్‌కు భట్టి విక్రమార్క దశదిశ

- అందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చిన భట్టి
- కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా మహిళలు పనిచేయాలి: భట్టి
- ఖమ్మం మహిళా కాంగ్రెస్ రాష్ట్రంలో అగ్రగామిగా ఉండాలి
- ఈ నెల 25 లోగా కమిటీలు పూర్తవ్వాలి
- 5 వేల మందితో మహిళ సదస్సు నిర్వహిద్దాం
- మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశానికి హాజరైన భట్టి విక్రమార్క పిలుపు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

- మిగతా 2లో



## పోలీసు ఉద్యోగమే లక్ష్యంగా

- మూడవ రోజు హజరైన 936 మంది మహిళ అభ్యర్థులు...
- తుది పరిక్షలకు అర్హత సాధించిన 653 మంది అభ్యర్థులు..
- దగ్గరుండి పర్యవేక్షణ చేసిన సీపీ

(ఖమ్మం-విజయంన్యూస్): పోలీస్ శాఖలో ఉద్యోగాన్ని సాధించాలనే లక్ష్యంతో నిరుద్యోగులు, యువకులు పోలీస్ రిక్రూట్ మెంట్ కు అసక్తికనభరస్తున్నారు. ఇప్పటికే పరీక్షలు రాసి తదుపరి పరీక్షలకు అర్హత సాధించిన అభ్యర్థులు మరింత ఉత్సహాంతో పోలీస్ శారీరిక దేహదారుఢ్య పరీక్షలకు హాజరవుతున్నారు.. ఇప్పటికే రెండు రోజులుగా కొనసాగిన పరీక్షలకు యువకులు పెద్ద సంఖ్యలో హాజరువుతుండగా మూడవ రోజు శనివారం అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. ఈ మేరకు పరీక్షలు జరుగుతుండగా ఖమ్మం జిల్లా పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ దగ్గరుండి పర్యవేక్షణ చేశారు.

- మిగతా 2లో



## చదువుల తల్లికి చేయూతనివ్వరూ..?

- సరస్వతీ కటాక్షం ఉన్నా.. లక్ష్మి కటాక్షం లేక
- వైద్యకళాశాలలో సీటు వచ్చినా ఫీజు చెల్లించలేకా..?

(ఖమ్మం(ముదిగొండ)-విజయంన్యూస్): తండ్రి లేడు.. తల్లి కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని సాకుతున్నది.. కానీ ఆ కుటుంబంలో జన్మించిన విద్యార్థిని ప్రతిభకు అంతు లేదు.. ఆమె చదువుల తల్లి.. అనేక ర్యాంకులను సాధించింది..ఇంకా పై చదువులు చదువుకోవాలనే పట్టుదల ఉంది..కానీ ఆమెను అర్థిక పరిస్థితి వెనక్కు నెట్టేస్తుంది.. సరస్వతీ కటాక్షం ఉన్నా, లక్ష్మీ కటాక్షం లేక ఓ నిరుపేద విద్యార్థిని ఉన్నత చదువు ప్రశ్నార్థకంగా మారింది. వైద్య కళాశాలలో సీటు వచ్చినా ఫీజు చెల్లించే పరిస్థితి లేక తల్లడిల్లుతూ దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నది. వేలాది మందికి

- మిగతా 2లో

## చదువుల తల్లికి
# చేయూతనివ్వరూ..?

(మొదటి పేజీ తరువాయి)
పైసలు ఉన్నాయి.. అర్థికంగా ఉన్నవారు చాలా మంది ఉన్నారు.. ఎంతో మందికి అనేక రకాలుగా సహాయం చేస్తూ సేవకులుగా ఉన్నారు.. అందరికి నమస్కారం.. ఈ చదువుల తల్లికి మీ వంతుగా సహాయం చేయండి.. ఆమె ఉన్నత చదువులను ప్రోత్సహించండి.. మన దేశానికి సేవ చేసే వైద్యురాలిగా మార్చుకుందాం..? పూర్తి వివరాలు ఒక సారి చూద్దాం..

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం అమ్మపేటకు చెందిన రేణుక, సైదులు దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొన్నేండ్ల క్రితం భర్త సైదులు అనారోగ్యంతో మృతిచెందాడు. అప్పటి నుంచి భార్య కూలి పనులకు వెళ్తూ పిల్లలను పోషిస్తున్నది. కూతురు అశ్విత పదోతరగతిలో 9.8 జీపీఏ సాధించింది.

ఖమ్మంలోని అంబేద్కర్ గురుకుల కళాశాలలో 2020లో ఇంటర్ బైపీసీ పూర్తి చేసింది. వెయ్యికి 951 మార్కులు సాధించింది. ఖమ్మంలోని గురుకులంలో ఉచితంగా మెడిసిన్ లాంగ్ టర్మ్ కోచింగ్‌కు వెళ్లింది. ఏడాది పాటు శ్రమించి జూలైలో నీట్– 2022 రాసింది. లక్షా 98 వేల ర్యాంకు సాధించింది. రెండో విడుత కౌన్సెలింగ్‌లో అశ్విత కల నెరవేరింది. ఆమెకు హైదరాబాద్‌లోని భాస్కర్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు వచ్చింది.

కళాశాలలో చేరేందుకు రూ.లక్ష ఫీజు చెల్లించాలని యాజమాన్యం సూచించడంతో నిరాశకు గురైంది.అన్ని ఖర్చులు కలిపి ఏడాదికి సుమారు రూ.3 లక్షలు ఖర్చవుతుంది. తల్లి, తమ్ముడు కూలి పనులకెళ్తూ కుటుంబాని పోషిస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలో తెలియక అస్మిత దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నది. దాతలు తమకు తోచిన సాయాన్ని 70758 70020 నంబర్‌కు గూగుల్/ఫోన్ పే చేయాలని వేడుకుంటున్నది.

# పోలీసు ఉద్యోగమే లక్ష్యంగా...

(మొదటి పేజీ తరువాయి)
**మూడవ రోజు 653 మంది అర్హత**

పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్స్, కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా






శనివారం జరిగిన దేహదారుఢ్య పరీక్షలకు 936 మంది మహిళ అభ్యర్థులు...హాజరైయ్యారని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. ఇందులో 653 మంది మహిళ అభ్యర్థులు తుది పరిక్షలకు అర్హత సాధించారని తెలిపారు. మొత్తం 1103 మంది అభ్యర్థులు ఈరోజు హాజరు కావాల్సివుండగా 936 మంది హాజరై ఈవెంట్లలో పాల్గొన్నారని తెలిపారు. పోలీస్ నియామక ఉద్యోగాలకు సంబంధించి దేహదారుఢ్య పరీక్షలు పారదర్శకంగా జరుగుతున్నాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరేడ్ గ్రౌండ్స్‌లో అన్ని ఏర్పాట్లు చేశామని, నియామకాలపై అపోహాలు వద్దని, దళారులను నమ్మి మోసపోవద్దని అభ్యర్థులకు సూచించారు.

## మహిళా కాంగ్రెస్‌కు భట్టి విక్రమార్క దశదిశ

(మొదటి పేజీ తరువాయి)
పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కమిటీల ఏర్పాటు, సంఘం విస్తరణ, బలోపేతం, కమిటీ నిర్మాణం చేసుకొని రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అగ్రగామిగా నిలవాలని సూచించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అధ్యక్షతన జరిగిన మహిళా కాంగ్రెస్ జిల్లా



కార్యవర్గ సమావేశానికి భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం నిర్మాణం, గ్రామస్థాయి నుంచి జిల్లా వరకు కమిటీల ఏర్పాటు, పార్టీ ఇచ్చిన పిలుపులపై నిర్వహించాల్సిన కార్యక్రమాల పైన కమిటీ సభ్యులకు దశాదిశా నిర్దేశం చేశారు. ఈనెల 25 లోగా గ్రామస్థాయి నుంచి మండలం వరకు జిల్లాలు అన్ని కమిటీలు పూర్తి చేసుకోవాలని సూచించారు. కమిటీలను పటిష్టంగా నిర్మాణం చేసుకొని ఊరికి పదిమంది చొప్పున జిల్లాస్థాయిలో 6వేల మంది మహిళలతో పెద్ద ఎత్తున సదస్సు నిర్వహిద్దామని సూచించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను అలంకారప్రాయంగా కాకుండా సమర్థవంతంగా నిర్వహించి తీసుకున్న బాధ్యతలకు వన్నె తీసుకురావాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలు, సమాజంలో జరుగుతున్న మహిళలపై దాడులు, వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం సైనికుల వలె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దుర్గారాణి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మహిళ కాంగ్రెస్ నాయకురాలు పాల్గొన్నారు. వీరితో పాటు పాల్గొన్న మహిళా నాయకురాళ్ళు బత్తుల గీత, దామా స్వరూప, ఏలూరి రజని, దేవత్ దివ్య, కొత్తపల్లి పుష్ప, గుడిపుడి ఝాన్సి, పోయం విజయలక్ష్మి, దర్మసోత్ సౌందర్య, బాణోత్ వినోద, షాబాదు సంధ్య, గంటా తిరుపతమ్మ, గుగులోత్ ప్రయాంక, కోట్ల రేణుక, అనువాద, అనూష తదితరులు పాల్గొన్నారు.




## నాచారం అడవిలో మళ్లీ చిరుతపులి సంచారం

**- పాదముద్రలు గుర్తింపు**

**ఏన్కూరు, డిసెంబర్ 10(విజయం న్యూస్):** ఏన్కూరు మండలం నాచారం–మేడేపల్లి అటవీ ప్రాంతంలో మళ్లీ చిరుత పులి సంచారానికి సంబంధించిన ఆనవాళ్లు కనిపించాయి. శనివారం ఆ ప్రాంతానికి వెళ్లిన అటవీ సిబ్బంది చిరుతపులి పాదముద్రలను గుర్తించారు. సహజంగా అడవి పందులు ఈ ప్రాంతాల్లో తిరుగుతూ ఉంటాయి. వాటిని వేటాడేందుకు ఈ చిరుత పులి ఈ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు భావిస్తున్నారు. 21 వేల హెక్టార్లు విస్తీర్ణం ఉన్న కనకగిరి గుట్టల్లో 3 నుంచి 4 వరకు చిరుతలు ఉన్నట్లు సమాచారం. దీనికి తోడు ఎలుగుబంటి సైతం సంచరిస్తున్నది. స్పీటీ గుర్తింపు భద్రత కోసం అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా పెట్టారు.


## 65వ జాతీయస్థాయి షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో సిల్వర్ పథకం సాధించిన డీఎస్పీ దామాల నారాయణదాసు

**కల్లూరు డిసెంబర్10 (విజయం న్యూస్):** కల్లూరు పట్టణం అంబేద్కర్ నగర్ కు చెందిన దామల నారాయణ దాసు 65వ జాతీయ స్థాయి షూటింగ్ ఛాంపియన్షిప్ లో సిల్వర్ పదకం సాధించారు. అంబేద్కర్ నగర్ చెంది న తను హైదరాబాదులోని ఎనిమిదోవా బెటాలియన్లో కొండాపూర్ డిఎస్పీగా పనిచేస్తు న్నారు.నవంబర్19 నుండి డిసెంబర్ 12వర కు మధ్యప్రదేశ్ లోని భోపాల్ లోజరుగుచున్న 65 వ జాతీయ షూటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ మాస్టర్ మెన్ నేషనల్ ఛాంపియన్షిప్ లో వ్యక్తిగత సిల్వర్ మెడల్ సాధించారు.ఈ జాతీయ పోటీల 25 మీటర్ల స్టాండర్డ్ 25 మీటర్ల సెంటర్ ఫైర్ విభాగంలో రినౌడ్ షాట్ పొందటం జరిగింది.అదేవిధంగా భారతదేశం తరపున సెలక్షన్ ట్రయల్స్ కు క్వాలిఫై అవ టం జరిగింది.గతంలో ఇంతకుముందు ఆల్ ఇండియా పోలీస్ షూటింగ్ పోటీలలో ఎన్నో పథకాలుసాధించారు.గెలుపు పట్ల కుటుంబ సభ్యులు,స్థానికులు,అంబేద్కర్ నగర్ వాసు లు అభినందనలు వ్యక్తంచేసి పరస్పరం మిఠాయిలు తినిపించుకున్నరు.




## హైకోర్టు పర్సనల్ సెక్రెటరీలుగా ఖమ్మం ఎస్.బి. ఐ.టి. విద్యార్థులు


**(ఖమ్మం–విజయంన్యూస్):** తెలంగాణా హైకోర్టు పర్సనల్ సెక్రెటరీ లు గా ఖమ్మం ఎస్.బి. ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో ఎం.బి. ఎ. చదువుతున్న కొమ్మినేని లలిత, ఈఈఈ చదువుతున్నవల్ల %శీ%కొండ సుమతి ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఇటీవల ఈ పోస్ట్ కు సంబంధించిన పరీక్ష వ్రాసిన వారు ఆ పరీక్ష లో ఉత్తీర్ణులై ఈ ఘనత ను సాధించినట్లు ఆయన వివరించారు.తమ కళాశాలకు చెందిన విద్యార్థులు హైకోర్టు లో ఉద్యోగాలు పొందడం గర్వకారణం అన్నారు.తమ కళాశాల లో విద్యార్థుల లక్ష్యానికి అనుగుణంగా వారిలో నైపుణ్యం పెంపొందించి విద్యా బొదన కొనసాగిస్తున్నట్లు తెలిపారు.దీనిలో భాగంగానే పలు బహుళ జాతి కంపెనీ లలో ప్లేస్ మెంట్ల తో పాటు ఇటువంటి ప్రాముఖ్యత కలిగిన ఉద్యోగాలను తమ విద్యార్థులు సాధిస్తున్నారని ఆయన తెలిపారు.దీనికి కృషి చేస్తున్న అధ్యాపకుల ను ఆయన ఈ సందర్భం గా అభినందించారు. తల్లి దండ్రులు కూడా ఇటువంటి మరిన్ని విజయాలు సాధించేందుకు వారి తోడ్పాటు ను ఇదే తరహా లో కొనసాగించాలని కోరారు....కాగా హైకోర్టు లో ఉద్యోగాలు సాధించిన సదరు శనివారం కృష్ణ తో పాటు పలువురు అధ్యాపకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రీ, ప్రిన్సిపాల్ డా.జి. రాజ్ కుమార్ ,అకడమిక్ డైరెక్టర్లు డా.ఎ వివి శివ ప్రసాద్,డా. సుభాష్ చందర్,జి. ప్రవీణ్ కుమార్ లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.











# కాంగ్రెస్‌లో యమ జోష్

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతుండగా, ప్రస్తుతం పోడెం వీరయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైయ్యారు.

**పీసీసీ ఉపాధ్యక్షుడిగా పోట్ల నాగేశ్వరరావు**

పీసీసీ ప్రత్యేక కమిటీలతో పాటు ఉపాధ్యక్షులను కూడా నియమించింది. మొత్తం 24 మంది ఉపాధ్యక్షులను నియమించగా, అందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఒక్కరికి మాత్రమే అవకాశం లభించింది. సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావుకు పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం నియమించింది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆయనకు అభినందనలు చెబుతున్నారు. ఆయన అభిమానులు సంబరాలు చేస్తున్నారు.

**ప్రధానకార్యదర్శులుగా ఐదుగురికి అవకాశం**

పీసీసీ ప్రధాన కార్యదర్శులను పార్టీ అధిష్టానం నియమించింది. అందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఐదుగురికి అవకాశం కల్పించింది. మాజీ మంత్రులు రాంరెడ్డి వెంకట్ రెడ్డి, రాంరెడ్డి దామోదర్ రెడ్డి సోదరుడు రాంరెడ్డి గోపాల్ రెడ్డిని పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పార్టీ నియమించింది. అలాగే మాజీ ఎమ్మెల్యే, ఇటివలే టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన తాటి వెంకటేశ్వర్లకు ప్రధాన కార్యదర్శి పదవిని ఇవ్వగా విద్యార్థి సంఘం నాయకుడు మానవతరాయ్, వైరా నియోజకవర్గంలో కీలక నాయకుడిగా ఉన్న సీఎల్పీ భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడు నూతి సత్యనారాయణ గౌడ్ ను ప్రధాన



కార్యదర్శిగా ఎంపిక చేశారు. అలాగే సీనియర్ నాయకుడు, రేణుక చౌదరి ప్రధాన అనుచరుడు యడవల్లి క్రిష్ణకు ప్రధాన కార్యదర్శిగా నియమించింది. దీంతో ఆయా నియోజకవర్గాల్లో సంబరాలు మిన్నంటాయి..

**భద్రాద్రికొత్తగూడెం జిల్లా బాస్‌గా పోడెం వీరయ్య.. పెండింగ్‌లో ఖమ్మం...?**

పీసీసీ ప్రధాన కమిటీలతో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులను కూడా ఏఐసీసీ అధిష్టానం ప్రకటించింది. మొత్తం 26 జిల్లాలకు అధ్యక్షులను నియమించగా, ఖమ్మం జిల్లాను పెండింగ్ లో పెట్టారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాకు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కొనసాగుతుండగా నూతన అధ్యక్షుడి నియామంకు విషయంలో కొంత పెండింగ్ పెట్టారు. అతి త్వరలో నూతన అధ్యక్షుడి పేరును ప్రకటించే అవకాశం ఉంది. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు భద్రాచలం ఎమ్మెల్యే పోడెం వీరయ్యను అధిష్టానం నియమించింది. ఇప్పటికే భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఏర్పాటు అయిన నాటి నుంచి ఇప్పటి వరకు జిల్లా అధ్యక్షడు బాధ్యతలను నెరవేరుస్తున్నప్పటికి అదిష్టానం ఆయనకు మరోసారి అవకాశం కల్పించింది.

VijayamTV
జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను
వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , య్యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యతిధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు
ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.
విజయం టివి తెలుగు న్యూస్ చానల్

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు ,
నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక
ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో
పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు
అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి,
జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి,
పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట,
భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్,
దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం,
ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.

# అయ్యప్పస్వామి భక్తులకు ఆర్టీసీ శుభవార్త

- రాయితీలను ప్రకటించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- శబరిమల యాత్రకు ఆర్టీసి ప్రత్యేక అద్దె బస్సులు
- అయ్యప్ప స్వామి భక్తులకు రాయితీపై ఆర్టిసి ప్రత్యేక బస్సులు.
- అయ్యప్ప భక్తులారా టిఎస్ ఆర్టిసి కల్పిస్తున్న అద్భుతమైన అవకాశాన్ని వినియోగించుకోండి..
- ఏలాంటి డిపాజిట్లు లేకుండా అయ్యప్ప స్వామి దర్శనం
- ఆర్టీసి బస్సుల కోసం మీ దగ్గరలోని సంబంధిత డిపో మేనేజర్లను సంప్రదించండి.
- రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వామి భక్తులకు టిఎస్ ఆర్టీసి సంస్థ శుభవార్త తెలిపింది. పవిత్ర కార్తీక మాసం కావడంతో నవంబర్, డిసెంబర్, జనవరి నెలలో అయ్యప్ప స్వామి భక్తులు పవిత్ర మాల ధారణతో అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి శబరిమల వెళ్లి భక్తులకు రాష్ట్ర రవాణాశాఖ, తెలంగాణ ఆర్టీసీ అద్భుతమైన ఆపర్ ప్రకటించింది. ఎలాంటి డిపాజిట్లు లేకుండా ఆర్టీసీ బస్సుల్లోప్రయాణించే అవకాశాన్ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అయ్యప్ప స్వామి భక్తులు ప్రైవేటు సంస్థల బస్సులను ఆశ్రయించి నష్టపోకుండా, సురక్షితమైన ప్రయాణాన్ని అందిస్తూ రాయితీతో బస్సులను టిఎస్ఆర్టీసి సంస్థ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అయ్యప్ప స్వామి భక్తులు శబరిమల యాత్రను సురక్షితంగా వెళ్లి రావడానికి అనువుగా టిఎస్ ఆర్టిసి సంస్థ భక్తుల కోసం కొంత రాయితీపై ప్రత్యేక టిఎస్ఆర్టిసి బస్సులను సమకూరుస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. టిఎస్ఆర్టీసి సంస్థ బస్సులలో అనుభవజ్ఞులైన డ్రైవర్లతో కూడిన బస్సుల్లో సురక్షితంగా ప్రయాణం చేయవచ్చునని చెప్పారు. శబరిమల యాత్ర బస్సులపై ఎలాంటి డిపాజిట్ లేకుండా 10% రాయితీపై సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్ప్రెస్ బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదనపు సీట్ల కోసం ఇద్దరు గురుస్వాములు, 02 వంట మనుషులు, 12 సంవత్సరాలు లోబడిన మణికంఠ స్వాములు, ఒక అటెండర్కు ఉచితంగా ప్రయాణం కల్పిస్తున్నామని చెప్పారు. శబరిమల యాత్ర బస్సును బుకింగ్ చేసిన గురుస్వామికి ప్రయాణం ఉచితం.. టిఎస్ ఆర్టిసి వారి ప్రత్యేక బస్సులలో ఆడియో మరియు వీడియో తోపాటు మొబైల్ ఛార్జింగ్



సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. ఈ యొక్క బస్సును అయ్యప్ప స్వాములు కోరుకున్న ప్రదేశం నుండి దర్శించవలసిన పుణ్యక్షేత్రాల వరకు నడపబడుతుందని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి భక్తుల కోసం అందుబాటులో టిఎస్ఆర్టిసి డిపోలలో అవసరమైన బస్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. శబరిమల యాత్ర దూర ప్రయాణం కావున టిఎస్ఆర్టిసి సంస్థ వారి సురక్షితమైన డ్రైవర్ల చేత నడపబడుతున్న బస్సు ప్రయాణం సురక్షితం – శుభప్రదమని అన్నారు. ఆర్టీసీ బస్సులలో ముందస్తు సీట్ రిజర్వేషన్ కొరకు, శబరిమల యాత్రకు కావలసిన ఆర్టీసీ బస్ అద్దె బుకింగ్ల కొరకు www.tsrtconline.in సందర్శించాలని కోరారు. అడ్వాన్స్ బుకింగ్ పై 10% రాయితీ, సలహాలకు, సూచనలకు, ఫిర్యాదుల కొరకు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ 040 23450033, 69440000 సంప్రదించగలరని, మరిన్ని వివరాల కోసం సంబంధిత డిపో మేనేజర్ లను సంప్రదించాలని వివరించారు. శబరిమల యాత్రలకు టిఎస్ఆర్టిసి బస్సులను వినియోగించుకుని టిఎస్ఆర్టిసి సంస్థను బలోపేతం చేయాలని అయ్యప్ప స్వాములు మంత్రి పువ్వాడ విజ్ఞప్తి చేశారు.

# వృద్ధురాలిని న్యాయం చేయండి

## ఇంటి, ఎల్ఐసి పాలసీ పత్రాల పేరు మార్చి మోసం చేసి వేధిస్తున్నారు

## విలేకరుల సమావేశంలో బాధిత వృద్ధురాలు కక్కిరాల సీతామహాలక్ష్మి

**ఖమ్మం, డిసెంబర్ 10(విజయంన్యూస్):** వృద్ధాప్య దశలో ఆసరాగా ఉంటుందనే ఉద్దేశంతో భారతీయ జీవిత బీమా సంస్థ సత్తుపల్లి బ్రాంచ్




లో ఎల్ఐసి ఏజెంట్ వేణుగోపాలరావు ద్వారా 2014, 2011లో రెండు పాలసీలు తీసుకున్నాను. పాలసీ నుండి డబ్బు వచ్చే సమయంలో నాకు తెలియకుండా నా మనవడు కక్కిరాల హేమా పవన్ బాబు (సాఫ్ట్వేర్ ఇంజనీర్) లోను తీసుకుంటానని నమ్మించి అక్కడ ఉండే ఎన్ ఆచార్యులు, ఎన్ మూర్తి ఏజెంట్ల సహకారంతో పేపర్లపై సంతకాలు చేయించుకుని పవన్ బాబు పేరు మీదకు మార్చుకున్నాడని కక్కిరాల సీతామహాలక్ష్మి బోరున విలపించింది. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీతామహాలక్ష్మి మాట్లాడుతూ.. నా మనవడు హేమ పవన్ బాబు అతని భార్య నన్ను కొట్టి ఇంట్లో తన పేరున ఉన్న ఇంటికాగితాలు, 50 కాసుల బంగారం, 5లక్షల డబ్బు, ఎల్ఐసి బాండ్లను ఎత్తుకెళ్లారని కన్నీటి పర్యంతమైంది. ఈ విషయమై సత్తుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఇట్టి విషయమై వరంగల్ ఐజికి ఫిర్యాదు చేశానని తెలిపింది. న్యాయం చేస్తానని తెలిపారు. అయినా సత్తుపల్లి పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. తనను చంపేందుకు ప్రయత్నం చేస్తున్నారని కన్నీరు పెట్టుకుంది. నాకు తెలియకుండా నా పేరున ఉన్న ఇంటి పత్రాలను, ఎల్ఐసి బాండ్లను తన పేరు మీదకు మార్చుకున్న నా మనవడు అతని భార్యపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను వేడుకుంది.

# ఖమ్మంలో మెన్స్‌వేర్ షాపును ప్రారంభించిన మేయర్

**(ఖమ్మం కార్పొరేషన్-విజయంన్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 56వ డివిజన్ బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లూయి ఫిలిప్ అంతర్జాతీయ మెన్స్ వేర్ దుకాణాన్ని శనివారం ఖమ్మం నగర మేయర్ పునకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత ఖమ్మం అభివృద్ధి చూసి అన్ని రంగాల వారు అనేక కంపెనీలను ఇక్కడ స్థాపించడం జరుగుతుంది. లూయి ఫిలిప్ ఇంటర్నేషనల్ బ్రాండ్ మెన్స్ వేర్‌ను ఇక్కడ స్థాపించడం చాలా సంతోషకరం. ప్రొప్రైటర్ వినయ్ వర్మ, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు స్థానిక కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి, పాల్గొన్నారు.



## ఖమ్మంలో దాడి చేసిన

# ఆరుగురు నిందితులుఅరెస్ట్

## రిమాండ్‌కు తరలించినట్లు చెప్పిన సీఐ శ్రీధర్

**(ఖమ్మం-విజయంన్యూస్):** నగరంలోని మామిళ్ళగూడెం ప్రాంతంలో నివాసం వుంటూ దుస్తుల వ్యాపారం చేస్తున్న కుటుంబ సభ్యులపైకొంతమంది యువకులు కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనలో ఆరుగురు నిందుతులను అరెస్ట్ రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ సిఐ శ్రీధర్ వివరాలు తెలిపారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కుబేర్సింగ్ నాయక్, ఆయన కుమారులు రోహిత్ సింగ్, తిలక్సింగ్ నాయక్ లు నగరంలోని మామిళ్లగూడెం ప్రాంతంలో అద్దెకు ఉంటున్నారు. గురువారం రాత్రి అద్దెకు ఉండే ఇంటి ముందు తమ ద్విచక్ర వాహనాలను నిలిపి లోపలికి వెళ్లారు. అర్ధరాత్రి సమయంలో కొంతమంది యువకులు బైక్ వద్దకు వచ్చి వాటిలోని పెట్రోల్ను దొంగిలించేందుకు ప్రయత్నించారని, అది గమనించిన కుబేర్సింగ్ నాయక్ కుమారులతో కలిసి బయటకు వచ్చి ఎందుకు పెట్రోల్ తీస్తున్నారని ప్రశ్నించగా ఆ యువకులు బూతులు తిడుతూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. కొద్దిసేపటి తరువాత ఆ యువకులతో పాటు మరికొందరితో కలిసి అసభ్య పదజాలంతో దుర్భాషలాడుతూ వారి ఇంట్లోకి చొరబడి కర్రలతో విచక్షణారహితంగా కొట్టి, తీవ్రంగా గాయపరిచారని, ఇంటి విలువైన వస్తువులను ధ్వంసం చేశారని, బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి నిందుతులను అరెస్ట్ చేశామని తెలిపారు. అల్లర్లకు పాల్పడడం, దుర్భాషలాడడం, గాయపరిచి ఆస్తులకు నష్టం కలిగించడం, బెదిరించడం వంటి తీవ్రమైన కేసుల కింద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇలాంటి నేరాలను ఉపేక్షించేది లేదని ఈ ఘటనలో ఇంకా ఎవరైనా ప్రమేయం వుందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చిరు వ్యాపారులతో సీఎల్పీ నేత మాటముచ్చట

- చెప్పులుకుడుతున్న రవిని, టీ స్టాల్ వద్ద చిరువ్యాపారులను కలిసిన భట్టి

**(ఖమ్మం(మధిర)-విజయంన్యూస్):** సీఎల్పీ నేత, మధిర నియోజకవర్గ శాసన సభ్యుడు భట్టి విక్రమార్క శనివారం మధిర నియోజకవర్గ కేంద్రంలో పర్యటించారు. పట్టణంలోని పలు ప్రాంతాలను పరిశీలిస్తున్న సందర్భంలో మధిర నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద చెప్పులు కుడుతున్న పగిడిపల్లి రవి అనే చర్మకారుడు వద్దకు స్వయంగా వెళ్లి ఆయనతో మాట్లాడారు. ఆయన వ్యాపార కుటుంబ ఆర్థిక పరిస్థితుల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎంత వస్తున్నాయి, ఆ డబ్బులతో కుటుంబం వెళ్తుందా..? ఎంత మంది పిల్లలు,





వారు ఎలా ఉన్నారు..? ఎక్కడున్నారని అప్యాయతంగా మాట్లాడుతూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అవకాశం వస్తే కచ్చితంగా అదుకుంటానని హామినిచ్చారు. అనంతరం క్లబ్ సెంటర్లో కొండ టీ స్టాల్ వద్దకు వెళ్లి టీ స్టాల్ యజమానిని పలకరించారు. ఆయనతో మాట్లాడారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వ్యాపారం ఎలా నడుస్తుందని, ఎంత వస్తున్నాయని, ఆ డబ్బులతో కుటుంబం ఎలా వెళ్లదిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీ స్టాల్ యజమాని ఇచ్చిన టీని తాగారు.

## ఏఎస్ఐ పార్థివదేహానికి

# నివాళ్లు అర్పించిన పోలీస్ అధికారులు

## కుటుంబానికి అండగా ఉంటామని హామీ

**(ఖమ్మం-విజయంన్యూస్):** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏఎస్ఐ సుధాకర్ మృతదేహాన్నిఖమ్మం జిల్లా పోలీస్ అధికారులు సందర్శించి నివాళులు అర్పించారు. కూసుమంచి మండల ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ శుక్రవారం విధుల్లో భాగంగ తన మోటర్ సైకిల్ పై ఖమ్మం చేరుకోగా ఖమ్మం నగరంలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా చికిత్స పొందుతూ మృతి చెందిన ఏఎస్ఐ సుధాకర్ మృతదేహాన్ని అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, పోలీస్ అసోసియేషన్ సందర్శించి నివాళులు అర్పించారు. మృతి వార్త తెలిసిన పోలీస్ సిబ్బంది భౌతికాయన్ని



సందర్శించి నివాళులు అర్పించారు. దహన సంస్కారం ఖర్చులు నిమిత్తం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ సతీష్ , పోలీస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వేంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ జానీమియా, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో ఎంపీ నామ పర్యటన



**ఖమ్మం, డిసెంబర్ 10:** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటిస్తారని ఎంపీ క్యాంప్ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం రఘునాధపాలెం మండలం, ఖమ్మం నగరం లోని పలు డివిజన్లలో పర్యటించి, కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం వైరా నియోజక వర్గంలోని వైరా మండలం కొండకొడిమ , తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే రాములు నాయక్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలసి పర్యటించి,పలు కుటుంబాలను పరామర్శిస్తారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎంపీ పర్యటన ను విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.

# అయ్యప్పమాలధారుల ఇరుముడిలో కాంగ్రెస్ నాయకులు

### పాల్గొన్న టీపీసీసీ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

**కారేపల్లి డిసెంబర్10 (విజయం న్యూస్):** కారేపల్లిలో మండల దీక్ష తీసుకున్న అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కారేపల్లి సాయి మందిరంలోని అయ్యప్ప పీఠం వద్ద మాలధారులు ఇరుముడి కట్టుకోని శబరి యాత్రకు బయలు దేరారు. అయ్యప్ప మాలధారుల ఇరుముడితో ఆలయ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. అయ్యప్ప భక్త మండలి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జర్నలిస్టులు పాలిక శ్రీను,



జిట్టబోయిన శ్రీను, ముక్కా వెంకటేశ్వర్లు, ప్రముఖ వ్యాపార వేత పుట్టా నాగేశ్వరరావు ఇరుముడికి ప్రముఖులు హాజరైనారు. ఇరుముడికి కాంగ్రెస్ టీపీసీసీ సభ్యులు మాలోత్ రాందాస్, నాయకులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) గౌర్రెల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు మేకల మల్లిబాబుయాదవ్, నాయకులు హెూటల్, రాంచందర్యాదవ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమం

### హాజరైన బిఆర్ఎస్ పార్టీ నేతలు

**కారేపల్లి డిసెంబర్10 (విజయం న్యూస్):** కారేపల్లిలో మండల దీక్ష తీసుకున్న అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కారేపల్లి సాయి మందిరంలోని అయ్యప్ప పీఠం వద్ద మాలధారులు ఇరుముడి కట్టుకోని శబరి యాత్రకు బయలు దేరారు. అయ్యప్ప మాలధారుల ఇరుముడితో ఆలయ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, మండల జడ్పిటిసి జగన్



నాయక్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు , మండల ప్రధాన కార్యదర్శి వీరన్న, సంత గుడి చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, ఎంపీటీసీ పెద్దబోయిన ఉమా శంకర్, నాయకులు ముత్యాల సత్యనారాయణ, నర్సింగ్ శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, కో ఆప్షన్ నెంబర్ అనీఫ్, యువజన నాయకులు రామ్ కిషోర్ నాయక్, మంగీలాల్ నాయక్, కార్యాలయం ఇన్చార్జి తొగర శీను ,ఆంగోత్ మాత్రు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, బత్తుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# పాలేరు నియోజకవర్గ స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక

- **పోటీలను ప్రారంభించిన సర్పంచ్ చెన్నా మోహన్, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్**

**(కూసుమంచి-విజయంన్యూస్):** కూసుమంచి ఉన్నత పాఠశాలలో శనివారం సబ్ జూనియర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ స్థాయి కబడ్డీ జట్లను ఎంపిక చేశారు.



పోటీలను కూసుమంచి సర్పంచ్ చెన్నా మోహన్, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడలతో మానసిక ఉల్లాసం వస్తుందన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపికై జిల్లా



ఖ్యాతిని ఇమడింప చేయాలన్నారు. కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కటికల క్రిష్టోఫర్ బాబు మాట్లాడుతూ.. 16 సంవత్సరాల లోపు బాలబాలికలు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇక్కడ ఎంపికైన బాలబాలికలు ఖమ్మం సర్దార్ పటే ల్ స్టేడియంలో ఈనెల 13 న జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. 45 మంది బాలికలు, 110 మంది బాలురు పాల్గొన్నరన్నారు. పోటీలు ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్స్ జిల్లా కో ఆర్డినేటర్ ఎం పాపారావు, కూసుమంచి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేల విక్రమ్ రెడ్డి, , పీడీలు నర్సింహా మూర్తి , వెల్లంపల్లి శ్రీనివాసరావు, పీఈటీలు మందా నాగ ప్రసాద్, వసుమతి, ఉపాధ్యాయులు శోభన్ బాబు, సీఆర్పీలు వెంకటేశ్వర్లు, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ పురోగతి భారత రాష్ట్ర సమితితోనే

- **తెలంగాణలో బిజెపి ఉనికి కనుమరుగు**
- **కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపణి చేసిన ఎమ్మెల్యే రాములు నాయక్**

**కారేపల్లి డిసెంబర్10 (విజయం న్యూస్):** పేదింట్లో పెళ్ళి అంటే ఆ కుటుంబానికి ఆర్థికంగా ఎంతో భారమని ఆ భారాన్ని కేసీఆర్ తన



భుజంపై వేసుకున్నారని వైరాఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. శనివారం కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్ల పంపిణికార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా తహసీల్దార్ కే.లక్ష్మి ఆధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి మార్గదర్శకంగా మారాయన్నారు. ప్రజల జీవనంలో మార్పుకు తప్పిస్తున్న నేత కేసీఆర్ అని కొనియాడారు. కమ్యూనిస్టుల కూడు, గూడు, గుడ్డ ప్రణాళికను కేసీఆర్ అమలు చేసి చూపుతున్నారన్నారు. తెలంగాణ ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలు దేశవ్యాప్తంగా అమలు కావాలంటే కేసీఆర్ సారధ్యంలోని బీఆర్ఎస్తోనే సాధ్యమన్నారు. కేంద్రంలోని బీజేపీ సవతి




తల్లి ప్రేమ చూపుతుందని, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వటం లేదన్నారు. మోడీ వచ్చిన తెలంగాణలో నిలబడిన బీజేపీని ప్రజలు విశ్వసించరన్నారు. బీజేపీ వచ్చేది లేదు చేసేది లేదని, కొందరు నేతలు తమ ఉనికి కోసం బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. నేతలు వెళ్ళినా కార్యకర్తలు చూపు అటు లేదన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ వైరాతో కలుపుకోని 100 సీట్ల గెలుపుతో ప్రభుత్వ ఏర్పాటు ఖాయమన్నారు. అనంతరం కారేపల్లి మండలంలో 52 మంది లబ్ధిదారులకు రూ.5206032 విలువైన చెక్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, రైతు బంధు మండల కన్వీనర్ గుగులోత్ శ్రీను, సంత ఆలయ చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, టీఆర్ఎస్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శి తోటకూరి రాంబాబు, అజ్మీర వీరన్న, సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, మండలకోఆప్షన్ ఎండీ.హనీఫ్, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు దారావత్ పాంధ్యానాయక్, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు భూక్యా రంగారావు తదితరులు పాల్గొన్నారు.


### రోడ్డుప్రమాద భాదిత కుటుంబాలకు

# సహాయం అందించిన నవీన్ బాబు

**అశ్వాపురం, డిసెంబర్ 10, (విజయం న్యూస్):** మంచి మనసున్న మన నవీన్ బాబు బాధలో ఉన్నవారికి నేను తోడుగా ఉంటాను నవీన్ బాబు.



నాకు తోచినంతలో అందేంతవరకు సహాయం చేస్తూనే ఉంటాను నవీన్ బాబు. నవీన్ బాబు ఆర్మీ అధినేత నవీన్ బాబు శనివారం జానంపేట రోడ్డు ప్రమాదం లో మరణించిన గొందిగూడెం గ్రామానికి చెందిన రిక్కా వెంకటసాయిరెడ్డి కుటుంబాన్ని,సారపాక గ్రామానికి చెందిన పిట్టా వీర్రాజురెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ. 10000/ చొప్పున ఆర్థిక సహాయం అందజేసి దాతృత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రంలో నవీన్ బాబు తో పాటు భద్రాచలం ఆటోయూనియన్ నాయకులు, గొందిగూడెం సర్పంచ్ పాయం భద్రమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాయం భద్రమ్మ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నవీన్ బాబు ఆర్మీ చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరువలేనివి అని , ఫోన్ చేయగానే కష్టాల్లో ఉన్న కుటుంబానికి సహాయం చేయడానికి ముందుకు వచ్చిన నవీన్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత ఎస్ కే యాకూబ్ పాషా,గడకారి రమేష్, బండ్ల రాంబాబు,ఎస్ కే బాబా,ఏనిక కామరాజు తదితరులు పాల్గొన్నారు.



## గంగబండతండాలో మృతుని కుటుంబానికి చెక్కు పంపిణి

**కూసుమంచి, డిసెంబర్ 10(విజయంన్యూస్):** కూసుమంచి మండలం, గంగబండతండా గ్రామానికి చెందిన వడ్తియా భక్ష్యా ఇటీవలే. మరణించగా ఆయన కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోగా కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ బీమా పథకానికి దరఖాస్తు చేశారు. దీంతో ప్రమాద బీమా చెక్కు రూ. 2లక్షలు మంజూరు కాగా ఆ చెక్కును కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గంగబండతండా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆయన కుమారుడు వడ్తియా హరికి శనివారం గంగబండతండా గ్రామంలోని తన నివాసానికి వెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెంద్ర అంజయ్య, కనక మైసయ్య, అంతోటి వెంకన్న, తుపాకుల వెంకన్న, తంగేళ్ల చంద్రయ్య, మీరా సాహెబ్, దామళ్ళ పాపారావు, కొండ శ్రీనివాసరావు, గంగబండతండా గ్రామ కాంగ్రెస్ నాయకులు వడ్తియా వెంకటరావు,బానోతు రమేష్ నాయక్, వడ్తియా సైదులు నాయక్, వడ్తియా సుందర్ నాయక్, వడ్తియా మోతిలాల్ తదితరులు హాజరైయ్యారు.

## యూనిసెఫ్ ఆధ్వర్యంలో జరిగిన బాల సభ

**అశ్వాపురం, డిసెంబర్ 10,(విజయం న్యూస్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూనిసెఫ్ వారి ప్రాజెక్ట్ లో భాగంగా శనివారం మూడవ బాల సభను నిర్వహించడం జరిగింది. ఈ బాలసభకు విద్యార్థులు తేజశ్రీ అధ్యక్షురాలిగా, మురళి సాయి కార్యదర్శిగా వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో పిల్లల హాజరు, మౌలిక సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, త్రాగునీరు సౌకర్యాలు, మొక్కల పెంపకం, బాల్య వివాహాల సమస్య, పారిశుద్ధ్య నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్లు, డ్రగ్స్ , గంజాయి, గుడుంబా, సిగరెట్, గుట్కా ల వలన కలిగే అనర్థాలు, దివ్యాంగుల సౌకర్యాలు గురించి చర్చించడం జరిగింది. అనంతరం బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ శారద, ఉప సర్పంచ్ భూక్య చందులాల్, ఎంపీటీసీ తుళ్లూరి గంగా భవాని, వార్డ్ సభ్యులు గాదె కేశవ రెడ్డి, ఎంఈఓ వీర స్వామి, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సత్య ప్రకాష్, సిహెచ్ఓ కాంతమ్మ, జిల్లా పరిషత్ హెచ్ఎం శ్రీనివాస రావు, ఐసిడిఎస్ సూపెర్వైజర్ ఎం ధనలక్ష్మి, పిఎస్ హెచ్ఎం వెంకటేశ్వర రావు, యూనిసెఫ్ పరిశీలకులు ఈశ్వర్ , ఐఆర్ఎంఏ పరిశీలకులు శివ, పంచాయతీ కార్యదర్శి కృష్ణ చైతన్య, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, స్కూల్ టీచర్స్, గ్రామ పంచాయతీ లో ఉన్న బాల సభ సభ్యులు, ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.






## ఎస్.కె జానీ కుటుంబాన్ని పరామర్శించిన బిఎస్పి నాయకులు

**అశ్వాపురం, డిసెంబర్ 10,(విజయ్ న్యూస్):** అశ్వాపురం మండలంలోని తురుములగూడెం గ్రామపంచాయతీ కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ఎస్ కే జానీ గత కొంతకాలం క్రితం అనారోగ్యంతో మరణించాడు ఇట్టి విషయం తెలుసుకున్న బీఎస్పీ నాయకులు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి బహుజన సమాజ్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలోపినపాక నియోజకవర్గం బహుజన సమాజ్



పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు. ఇర్ప రవికుమార్ దొర,జిల్లా ఈసీ మెంబెర్ పాక వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు మంచినీటి రంగబాబు నాయుడు, యువజన అధ్యక్షులు ఇసంపల్లి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## పోడు భూములకు పట్టాలు ఇచ్చేవరకు పోరాటం చేస్తాం..

- గడిచిన 8 ఏళ్ల కెసిఆర్ పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వని పరిస్థితి
- పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది
- నన్ను ఆదరించిన అభిమానించిన ప్రజల రుణం తీర్చుకోలేది
- దుప్పట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క

**తాడ్వాయి డిసెంబర్ 10( విజయం న్యూస్):** తాడ్వాయి మండలం లోని కొడిషల,మామిడి గూడెం గంగారాం మండలం లోని దుబ్బగుడెం, తాళ్ళ గుంపు గ్రామాలలో 860 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ పోడు భూములకు సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తో పోరాటం చేస్తున్నాం అని పోడు భూములకు పట్టాలు ఇచ్చే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది నన్ను ఆదరించి అక్కున చేర్చుకున్న ప్రజలకు మరింత సేవ చేస్తానని చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సీతక్క అన్నారు.

అనంతరం తాళ్ళ గుంపు కు చెందిన 20 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఈసం రమ సురేష్,ఎంపీపీ సువర్ణ, పాక సరోజన, జగ్గారావు తాడ్వాయి మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ముదర కోళ్ల తిరుపతి,మాజీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ వీరభద్ర,స్థానిక సర్పంచ్ లు ఎంపీటీసీ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీ వెంటనే చెల్లించాలి

**ఏన్కూరు, డిసెంబర్ 10(విజయం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోపూరి నాగేశ్వరరావు జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి నరుకుళ్ల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణం మాఫీ చేస్తామని హామీ ఇచ్చి మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న ఇంతవరకూ మాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందని వారన్నారు..గత ప్రభుత్వాలు రైతులకు సబ్సిడీపై పురుగుల మందులు వ్యవసాయ పనిముట్లు అందించేవని కానీ టీఆరెస్ ప్రభుత్వం వాటన్నింటినీ రద్దు చేసి పంట పండించే రైతులకు కాకుండా రైతు బంధు పేరిట పట్టణాల్లో నివసించే భూస్వాములకు పంచిపెడుతుందని వారన్నారు.. రైతులు పండించిన పంటలు అకాల వర్షాలకు కానీ వివిధ రోగాలతో పంటలు నష్టపోతే ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించేదని దానిని కూడా టీఆరెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతుల పంటలు నష్టపోతే పరిహారం చెల్లించేవిధంగా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని ప్రవేశ పెడితే తెలంగాణ రాష్ట్రం లో దానిని కూడా అమలు చేయకుండా రైతులు ఆత్మహత్యలు చేసుకునేవిధంగా టీఆరెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని వారన్నారు..మండలం లోని అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మిల్లర్లు తేమ శాతం పేరుతో



కాటాలో మోసం చేస్తున్నారని ప్రభుత్వం మిల్లర్ల మోసాలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోత్ ససికిరన్ రాందాస్ నాయకులు రెంటపల్లి నారాయణ ఈలప్రోలు వెంకన్న కొనకంచి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్లు ,జ్యూట్ బ్యాగులు, క్యాలెండర్‌లను పంపిణీ చేసిన భూక్య దేవ్ సింగ్ మున్సిపల్ కమిషనర్(వి ఆర్ ఎస్)

**తాడ్వాయి డిసెంబర్ 10 (విజయం న్యూస్):** తాడ్వాయి మండలం ,కాల్వపల్లి గ్రామంలో దుప్పట్లు అందజేస్తూ,రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా నిరుపేద కుటుంబ ప్రజలకు దుప్పట్లు ఇవ్వాలనే సంకల్పంతో ములుగు నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు(బ్లాంకెట్స్)పంపిణీ చేయాలనే ఆకాంక్షతో ప్రతి నిరుపేద కుటుంబ సభ్యులు కంటినిండా నిద్రపోవాలనే సంకల్పంతో ఇలాంటి కార్యక్రమాన్నికి కంకణం కట్టామని తెలుపుతూ శనివారం కాల్వపల్లి



గ్రామంలో 80 కుటుంబాలకు దుప్పట్లు మరియు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేయాలనే ఉద్దేశంతో నియోజకవర్గంలోని ప్రతి ఇంట్లో ప్లాస్టిక్ రహిత బ్యాగులుండాలనే ఆకాంక్షతో పర్యావరణాన్ని రక్షించే దిశగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరుతూ గ్రామస్తులందరికీ 2023 నూతన సంవత్సర క్యాలెండర్ లను అందజేశారు. గ్రామంలో ఉన్న 600 మంది ప్రజలకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేసిన భూక్య దేవ్ సింగ్ మున్సిపల్ కమిషనర్(వి ఆర్ ఎస్).

ఈ సందర్భంగా ఉద్దేశించి యూత్ సభ్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంత సహృదయం కలిగి ఎలాంటి పదవి లేకుండా సొంత డబ్బులతో ఖర్చు పెడుతూ సహాయం చేయాలనే సంకల్పం కలిగిన దేవ్ సింగ్



భవిష్యత్తులో మన ములుగు నియోజకవర్గంలో కూడా ఇలాంటి సేవలు అందరికీ అందే విధంగా మనమందరం కృషి చేయాలని వారి సేవలు కొనియాడారు. కార్యక్రమంలో సామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ శివాలయం ములుగు జిల్లా అధ్యక్షులు బాదావత్ రాజ్ కుమార్,శ్రీనివాస్,లవకుమార్,నర్సింగరావు, సిద్ధమైన రమేష్,గ్రామ పెద్దలు దాదాపుగా 600 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.